క్లుప్తంగా...

ఉప్పల్ పోలీస్ స్టేషన్ కొత్త ఫోన్ నెంబర్లు...

రామంతాపూర్ : ఉప్పల్ పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన కొత్త ఫోన్ నెంబర్లు ఇవీ..
స్టేషన్ హౌస్ ఆఫీసర్ – 8712662155
డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ – 8712662156
అడ్మిన్ – 8712662162
క్రైమ్ – 8712662164
సెక్టార్ –1 ఎస్‌ఐ – 8712662157
సెక్టార్–2 ఎస్‌ఐ – 8712662158
సెక్టార్–3 ఎస్‌ఐ 8712662159
సెక్టార్–4 ఎస్‌ఐ – 8712662160
ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ – 8712662421 పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి సంఘటనలు జరిగిన పై నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఉప్పల్ సీఐ గోవింద్‌రెడ్డి సూచించారు.

ఎప్పుడు కూలుతుందో..?


ఒరిగిపోయిన చెట్టు

అల్వాల్: కానాజీగూడ శివనగర్ కల్లు కంపౌండ్ వద్ద రోడ్డు పక్కన భారీ చెట్టు ఒరిగిపోయి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు భయందోళనకు గురవుతున్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెట్టు కూలిపోయే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెట్టును తొలగించాలని కోరుతున్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన


పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీల్లో జరుగుతున్న పారిశుదధ్య పనులను మంగళవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ పరిశీలించారు. డివిజన్ పరిధిలోని ప్రతి బస్తీల్లో, కాలనీల్లో చెత్తాచెదారం నిల్వ ఉండకుండా వెంటనే తొలగించేందుకు శానిటరీ సూపర్ వైజర్లు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్, నర్సింగ్‌రావుతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

ఎంఆర్ఐఈటీలో నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీపై గెస్ట్ లెక్చర్


మాట్లాడుతున్న లక్ష్మణ్ జీ

మేడ్చల్‌రూరల్: మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీపై మంగళవారం ఒకరోజు గెస్ట్ లెక్చర్ ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. అశోక్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నేషనల్ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి.లక్ష్మణ్ ఎడ్యుకేషనల్ పాలసీ 2020లో వచ్చిన గుణాత్మక మార్పులను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మార్పులు చేశారన్నారు. తాము అభివృద్ధి చెందుతూ దేశ అభివృద్ధికి పాటుపడాలని విద్యార్థులకు సూచించారు.

డాక్టర్ మంగళకు జాతీయ స్థాయి సాహిత్య పురస్కారం



రామంతాపూర్ : 'స్వర్ణ పుష్పం' సంపాదకురాలు కవి, రచయిత్రి డాక్టర్ మంగళ జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి ఆమెకు అవార్డును అందజేశారు. గతంలో ఈ పురస్కారాన్ని పండిత పార్వతీశం, మల్లికార్జున్ రెడ్డి, చక్రవర్తుల వేణుగోపాల్ తదితరులు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మంగళ మాట్లాడుతూ ఈ పురస్కారం అందించిన జాతీయ సాహిత్య పరిషత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్‌నగర్ కాలనీ మసీదు పరిసరాల్లో అక్రమంగా నిర్మించి మూడు పెంట్ హౌస్‌లు, సెల్లార్ నిర్మాణాన్ని కాప్రా టౌన్ ప్లానింగ్ సిబ్బంది మంగళవారం జేసీబీతో సహాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా కాప్రా టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ ప్రసాద్ మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా అక్రమణ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదన్నారు. అనుమతులు తీసుకుని నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. గోకుల్‌నగర్, చాణ్యుకపురికాలనీ, దత్తత్రేయనగర్ కాలనీలో అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున నిర్మాణాలను చేపడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని వారికి నోటీసులు ఇచ్చి కూల్చివేశామన్నారు.

పెద్దలూ.. పారాహుషార్



- సెలవుల్లో పిల్లలపై పర్యవేక్షణ అవసరం
- ఇండోర్ క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి
- గాలికి వదిలేస్తే కడుపుకోతే..

ఘట్‌కేసర్: వేసవి సెలవులు ప్రారంభమయ్యాయి. పరీక్షలు పూర్తి కావడంతో పిల్లలు ఇంటి వద్దే ఉంటున్నారు. ఇన్నాళ్లు పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు సెలవులు రావడంతో ఆటలు, సరదాలతో గడపడానికి ఇష్టపడతారు. మరి కొందరు స్నేహితులు, ఫోన్లతో గడుపుతుంటారు. సరదా కోసం చేసే పనులు ఊహించని ప్రమాదాలకు దారి తీసి కన్నవారి కడుపు కోత మిగిలిస్తాయి. స్నేహితులతో ఆడుకుంటున్నారు కదా అని గాలికి వదిలేస్తే విషాదాలు వెంటాడుతాయని పెద్దలు గుర్తించాలి. మరో వైపు వేసవి తీవ్రత కారణంగా అనారోగ్యం భారిన పడే ప్రమాదం కూడా ఉంది. వారిని ఇంటిలోనే ఉంచి చిత్రలేఖనం, చేతి రాతను మెరుగు పరచుకోవడం తదితర అంశాల్లో శిక్షణ ఇప్పించాలి. ఈ నేపథ్యంలో వేసవిలో చిన్నారుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కథనం..

ఒంటరిగా ఈతకు పంపొద్దు...

వేసవిలో చిన్నారులు ఈత కొలనులు, బావులు, చెరువుల్లో ఈత నేర్చుకునేందుకు వెళుతుంటారు. లోతు, గుంతలు తెలుసుకోకుండానే నీళ్లలోకి దిగి ప్రమాదానికి గురవుతారు. ఈత కొట్టడానికి ఒంటరిగా పంపకూడదు.

వాహనాల పట్ల జాగ్రత్తగా ఉండాలి...

చాల మంది పిల్లలు వేసవిలో సైకిల్, ద్విచక్రవాహనాలు స్వయంగా నేర్చుకోవాలని పెద్దలకు చెప్పకుండా తీసుకెళతారు. రోడ్డుపై ఎక్కితే ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంది. వాహనాలతో పిల్లలను ఒంటరిగా వెళ్లనీయకూడదు.

వడ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

అదే పనిగా ఎండలో ఆడడంతో పిల్లలకు వడదెబ్బ తగిలే ప్రమాదముంది. అలా కాకుండా పుస్తక పఠనం అలవాటు చేయాలి. నీతి కథలు, రంగురంగుల బొమ్మలున్న పుస్తకాలు, పెయింటింగ్ వేయడం అలవాటు చేయాలి.

ఇండోర్ గేమ్స్ ఆడించాలి

పిల్లలకు ఇండోర్ గేమ్స్ అయిన చెస్, క్యారమ్స్ తదితర ఆటలు నేర్పించాలి. సాధ్యమైనంత వరకు పిల్లలను ఎండలో బయటికి పంపకుండా వారితో గడిపేందుకు పెద్దలు సమయం కేటాయించాలి. ఎల్లప్పుడు వారిని ఓ కంట కనిపెడుతూనే ఉండాలి.

యాప్స్‌తో జాగ్రత్త...

ఆన్‌లైన పాఠాల పేరుతో విద్యార్థుల చేతుల్లోకి ఫోన్లు చేరాయి. ఆన్‌లైన్ గేమ్‌ల కోసం సామాజిక మాధ్యమాల్లో ఖాతాలు తెరుస్తుంటారు. వారు నేర్చుకునే క్రమంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తల్లితండ్రులు కనిపెట్టాలి. పొరపాటున లింక్స్ ఓపెన్ చేస్తే ఖాతాలోని నగదు గల్లంతయ్యే ప్రమాదం ఉంది.

ఒంటరిగా వదలిపెట్టొద్దు..



పిల్లలు ఒకే దగ్గర పది నిమిషాలు కూడా కుదురుగా ఉండలేరు. వారిని ఇంటిలోనే ఉండేలా చూసుకోవాలి. ఇండోర్ గేమ్స్‌కు అలవాటు చేయాలి. సమయానికి ఆహారం, తగినన్ని నీరు అందించాలి.

–భాగ్య, కరస్పాండెంట్ మౌంట్ ఫోర్ట్ హైస్కూల్ అవుషాపూర్

ఎండలో వెళ్లనీయకూడదు...



వేసవిలో పిల్లలను బయటకు రానీయకూడదు. వేడికి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. వడదెబ్బతో తలనొప్పి, విరోచనాలు, వాంతులు అవుతాయి. తరచూ నీరు తాగే విధంగా అలవాటు చేయాలి.

–వివేక్ బార్గవ, వైద్యులు ఘట్‌కేసర్

డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

హబ్సిగూడ: చిలుకానగర్ చౌరస్తా వద్ద నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ చిలుకానగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు.

దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్, సంతోష్‌రెడ్డి, బాల్‌రెడ్డి, కాలనీవాసులు వెంకట్‌రెడ్డి, బాబురెడ్డి, రమేష్, సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ద్వారకానగర్ బ్రిడ్జి పనుల పరిశీలన


ద్వారకానగర్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న డీఈ, కాంగ్రెస్ పార్టీ నేతలు


బోడుప్పల్: బోడుప్పల్ ద్వారకానగర్ కొనసాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను మంగళవారం డీఈ, కాంగ్రెస్ పార్టీ నేతలు పరిశీలించారు. గతంలో 33 అడుగుల రోడ్డు మధ్యలో పెద్దగా ఉన్న బ్రిడ్జిని స్థానిక ప్రజాప్రతినిధుల ప్లాట్‌ల కోసం కుదించి, ఎత్తు తగ్గించారని డీఈ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని విస్తీర్ణం పెంచాల్సిన అధికారులు ఎందుకు కుదిస్తున్నారని ప్రశ్నించారు. ఎగువ ప్రాంతంలో ఎత్తుగా నాలాను నిర్మించి బ్రిడ్జి ఎత్తు తగ్గించారన్నారు. దీంతో వర్షా కాలంలో అంజయ్యనగర్, గాయత్రీనగర్, కేశవనగర్, లక్ష్మినగర్, సాయి మారుతీనగర్, బృందావన్ కాలనీల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కేవలం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఒక ప్లాట్ కోసం ఇలా చేస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోని పక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేపడతామన్నారు. కార్యక్రమంలో 7డివిజన్ ఇన్‌చార్జ్ హరినాథ్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి


కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో నందికంటి శ్రీధర్

అల్వాల్: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటీ శ్రీధర్ కార్యకర్తలకు సూచించారు. మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన పలువురు అల్వాల్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నందికంటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో బి. రఘురాంరెడ్డి, సి. జనార్ధన్‌రెడ్డి, వి. దయాకర్‌రావు, కే. దేవేందర్, బి. సంజయ్ ఉన్నారు.

4నుంచి జయగిరి లక్ష్మీనర్సింహ్మా స్వామి జయంతి వేడుకలు


ఆలయానికి రంగులు వేస్తున్న దృశ్యం

గౌతంనగర్: జేఎల్ఎస్ఎస్‌నగర్‌లో జయగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో గురువారం నుంచి స్వామివారి జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అరుణ్‌సింగ్, అర్చకులు రఘుకిరణాచార్యులు, సాదు పరమేష్ తెలిపారు. గురువారం ఉదయం స్వామి, అమ్మవార్లకు పంచామృత అభిషేకం, అంకురారోపణ, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహిస్తారన్నారు. 5వ తేదీ శుక్రవారం స్వామివారి మూల మంత్ర హవనము, 11 గంటలకు స్వామివారి కల్యాణం, మహానివేదనము, హారతి, మంత్రపుష్పము, బలిహరణ, తీర్థ ప్రసాద వితరణ, భక్తులకు ఆశీర్వచనము, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం స్వామివారి పల్లకి సేవ ఉంటుందన్నారు.

ముంపు నివారణకు చర్యలు

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్‌లో వరద నివారణకు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని వెంకటాద్రినగర్, రాజాశ్రీనివాస్‌నగర్ పవన్ మోటార్స్ తదితర ప్రాంతాలలో ఆమె అధికారులతో కలిసి పర్యటించారు. ఇటీవల కురిసిన వర్షానికి డ్రైనేజీ పొంగి తీవ్ర ఇబ్బందులు పడ్డామని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఈ. లౌక్య, ఏఈ. దివ్యజ్యోతి, నాయకులు మేకల రాముయాదవ్, వర్క్స్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


రాజా శ్రీనివాసనగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ మేకల సునీతయాదవ్

ఉప్పల్ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్‌గా సురేష్

ఉప్పల్: జీహెచ్‌ఎంసీ ఉప్పల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్‌గా సురేష్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న మౌనిక చందానగర్ సర్కిల్‌కు బదిలీ కావడంతో ఆమె స్థానంలో శంషాబాద్ సర్కిల్ కార్యాలయంలో పని చేస్తున్న సురేష్ నియమితులయ్యారు.

నిధులు మంజూరు చేయించండి

మౌలాలి: వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూగర్భ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ మంగళవారం జలమండలి జనరల్ మేనేజర్ సునీల్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. డివిజన్ పరిధిలోని మ్యాన్‌హోల్స్ నుంచి తీసిన వ్యర్థాలను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

నాలా పూడికతీత పనుల పరిశీలన


నాలా పూడికతీత పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబితకిషోర్

అల్వాల్: వెంకటాపురం డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ సబితకిషోర్ అన్నారు. డివిజన్ పరిధిలోని భూదేవినగర్‌లో రూ. 49 లక్షల వ్యయంతో చేపట్టిన నాలా పూడికతీత పనులను ఆమె అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈఈ. రాజు, డిఈ, కార్తీక్, ఏఈ, అరుణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా నాగరాజు


బండకింది నాగరాజు

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా మల్లాపూర్‌కు చెందిన బండ కింది నాగరాజు నియామితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు పల్లా కిరణ్‌కుమార్‌రెడ్డి నియమించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్‌పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్‌లో మంగళవారం జీహెచ్‌ఎంసీ అధికారులు, నాయకులు ప్రజలతో ఇంటరాక్షన్ కార్యక్రమంలో భాగంగా కాలనీల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ. 49 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈదమ్మ గుడి వద్ద సీసీ రోడ్డు, కౌండిన్య భవనంలో పెండింగ్ పనులు, భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాట్లాడుతూ.. దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శంకర్, ఈఈ హరిలాల్, డీఈ రూప, ఏఈ స్రవంతి, ఏఎంహెచ్‌వో స్వప్నరెడ్డి, ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, ఎలక్ట్రికల్ డీఈ రవీందర్, ఏఈ ప్రత్యూష, జలమండలి ఏఈ సందీప్, ఏఈ క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.


ఓల్డ్ మల్లాపూర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

పేద ప్రజలకు భరోసా


చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

మల్లాపూర్: పేద ప్రజలను తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటూ భరోసా కల్పిస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మల్లాపూర్ డివిజన్‌కు చెందిన లబ్దిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మల్లాపూర్ వార్డు కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. బుచ్చిరెడ్డికి రూ.44 వేలు, పుష్పలత రూ. 40 వేలు, పండిత్ రూ.60 వేలు, నర్సింహారెడ్డికి రూ.60 వేలు, మమత రూ.31 వేల చొప్పున చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కాప్రా డీసీ శంకర్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పల్లా కిరణ్ కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వాసుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం


వినాయక్‌నగర్‌లో పర్యటిస్తున్న నందికంటి శ్రీధర్

మౌలాలి: ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జోడోయాత్రలో భాగంగా మంగళవారం ఆయన వినాయక్‌నగర్ డివిజన్ హనుమాన్ దేవాలయం నుంచి గడప గడపకు తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధే కనిపిస్తుందన్నారు. సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వినాయక్‌నగర్ డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, నాయకులు వెంకటేష్‌యాదవ్, గుత్తి రామచందర్, శ్రీనివాస్‌యాదవ్, నర్సింహాగౌడ్, హనుమంతు, బాలకృష్ణ, సాయి, గిరియాదవ్, అమర్‌నాథ్, సంజీవ్‌యాదవ్, సాయిరాం, గణేష్, సాయి, గణేష్‌వర్మ, సాయికుమార్, ఓదాల్, జగదీష్‌యాదవ్, సత్తయ్య గౌడ్. యాదగిరి, సుబ్బారెడ్డి, సంతోష్‌కుమార్, ఆశ, శంకర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బకెట్ డ్రైనేజీ క్లీనింగ్ పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

మల్లాపూర్: రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ మ్యాన్‌హోళ్లలో పేరుకుపోయిన చెత్త, మట్టిని తొలగించేందుకు బకెట్ డ్రైనేజీ క్లీనింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ తెలిపారు. మంగళవారం డివిజన్ పరిధిలోని రాఘవేంద్రనగర్ కాలనీలో డ్రైనేజీ క్లీనింగ్ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ... డివిజన్ పరిధిలో డ్రైనేజీల్లో పేరుకుపోయిన సిల్ట్ తొలగించి ఎక్కడా సమస్య లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో నాచారం ఏఈ లింగారావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి, సత్తయ్య యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

మల్లాపూర్: మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మల్లాపూర్ వీఎస్ఆర్ గార్డెన్‌లో కాప్రా మున్సిపల్ సర్కిల్ యూసీడీ విభాగం ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాప్రా పట్టణ మహిళా సమాఖ్య సర్వసభ, స్త్రీ నిధిపై సమావేశం నిర్వహించారు. కారక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళ ఆర్థికంగా ఎదగడానికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీ నిధి డిప్యూటీ జనరల్ మేనేజర్ విద్యాసాగర్‌రెడ్డి, భాను. కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయిజెన్‌శేఖర్, బొంతు శ్రీదేవీ, డీసీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమ శక్తి అవార్డుల ప్రదానం


అవార్డు అందుకుంటున్న మారుతీ రావు

మల్లాపూర్: మల్లాపూర్‌కు చెందిన ఇద్దరు నాయకులు శ్రమ శక్తి అవార్డులు అందుకున్నారు. భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బూరుగు మారుతీరావు, టాక్సీ సెక్టార్ రంగం నుంచి బీఆర్‌టీ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమూద్ షాహిముద్దీన్‌లకు కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా శ్రమ శక్తి అవార్డులను అందుకున్నారు.



శుభాకాంక్షలు

మల్లాపూర్: బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్ జన్మదిన వేడుకలను ఘనంగా మంగళవారం అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య, రాంబాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి నారాయణ, బీడీఎల్ కంపెనీ అధ్యక్షులు దానకర్ణ చారి, శివశంకర్, మారుతీరావు, సంతోష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న వేముల మారయ్య